జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 22 జనవరి 2026 పేజీలు : 14



2 లో..

నన్ను రాజకీయంగా బలి చేయడానికే కర్ల రాజేశ్ మరణం

# ఏసీబీకి చిక్కిన హన్మకొండ డిప్యూటీ కలెక్టర్ బంధువుల ఇళ్లలో ముమ్మరంగా సోదాలు

మిర్యాలగూడ, దొండవారిగూడెంలలో ఏకకాలంలో తనిఖీలు



రాష్ట్రంలో అవినీతి తిమింగలాల పై ఏసిబి వేట కొనసాగుతోంది. ఇటీవల ఏసీబీ అధికారులకు వరంగల్ (హన్మకొండ) డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి చిక్కారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో బుధవారం మిర్యాలగూడ ప్రాంతం లోని వెంకట్‌రెడ్డి బంధువుల నివాసాలపై ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు.



2

## పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా

# చర్యలు తీసుకోవాలి

నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి
ప్రత్యేక కేసుల్లో ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్
జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం



నల్లగొండ జనవరి 21 (ప్రజా జ్యోతి )

జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని సమర్ధవంతంగా నియంత్రించేందుకు మరింత కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, పెండింగ్?లో ఉన్న కేసుల స్థితి, కేసుల విచారణలో అధికారుల ...మిగతా 2లో

## బుద్ధవనం

# అద్భుత నిర్మాణం

### నాణేల శాస్త్రవేత్త డాక్టర్ రాజారెడ్డి

నాగార్జునసాగర్,జనవరి,21 ప్రజా జ్యోతి

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం ప్రముఖ నాణాల శాస్త్రవేత్త, న్యూరో సర్జన్ డాక్టర్ దేమే రాజారెడ్డి సందర్శించారు,ఈ సందర్భంగా బుద్ధ వనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి సమర్పించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాతకవనం,ధ్యాన వనం,స్తూప వనం సందర్శించిన అనంతరం మహా స్తూపం లోని సమావేశ మందిరంలో బుద్ధవనం ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను విశేషాలను తెలియజేసే లఘు చిత్రాన్ని వీక్షించారు,వీరికి బుద్ధవనం విశేషాలను బుద్ధవనం ఆర్ట్ అండ్ ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు వివరించారు,





2 లో..

ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సును

# సద్వినియోగం చేసుకోవాలి

నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కరపత్రాల ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు నెలల ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

# ఏసీబీకి చిక్కిన హన్మకొండ డిప్యూటీ కలెక్టర్ బంధువుల ఇళ్లలో ముమ్మరంగా సోదాలు

## మిర్యాలగూడ, దొండవారిగూడెం లలో ఏకకాలంలో తనిఖీలు

**మిర్యాలగూడ, జనవరి 21,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలో అవినీతి తిమింగలాల పై ఏసిబి వేటకొనసాగుతోంది. ఇటీవల ఏసీబీ అధికారులకు వరంగల్ (హన్మకొండ) డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి చిక్కారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో బుధవారం మిర్యాలగూడ ప్రాంతంలోని వెంకట్?రెడ్డి బంధువుల నివాసాలపై ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. గతంలో నల్లగొండ జిల్లా మర్రిగూడ తహసీల్దార్?గా పనిచేసిన కాలం నుంచే భారీగా అక్రమార్జనకు పాల్పడినట్లు అభియోగాలు రావడంతో ఈ సోదాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం పది ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలుసాగుతున్నాయని సమాచారం. దానిలో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లోని చైతన్య నగర్?లో వెంకట సాయిరామ్ రెసిడెన్సీ అపార్ట్?మెంట్?లో ఉన్న బంధువులు మాలి మధుసూదన్ రెడ్డి, సుజాత ఇళ్లలో అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు సమాచారం. దీంతోపాటు మిర్యాలగూడ మండలందొండవారిగూడెంలోనూ ఏసీబీ బృందాలు ఏకకాలంలో రంగంలోకి దిగాయి.కాగా అక్కడ ఇళ్లకు తాళాలు వేసి ఉండటంతో, వెంకట్ రెడ్డి బంధువులకు సంబంధించిన పొలాలను పరిశీలించి చుట్టుపక్కల రైతుల నుండి వివరాలు సేకరించినట్లు సమాచారం ప్రస్తుతం మిర్యాలగూడ ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి.ఈ దాడుల్లో ఆస్తులకు సంబంధించిన పలు కీలక పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు ను సద్వినియోగం చేసుకోవాలి

నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కరపత్రాల ఆవిష్కరణ

నల్గొండ జనవరి 21 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు నెలల ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు కరపత్రాలను జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు నెలల ఫౌండేషన్ కోర్సును (రాష్ట్రస్థాయి అన్ని పోటీ పరీక్షలతో పాటుగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు బ్యాంకింగ్, ఆర్.ఆర్ బీ, ఎస్.ఎస్.సీ అన్ని ఇతర పోటీ పరీక్షలు) లకు శిక్షణ తో పాటు భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ స్త్రీ ,పురుష అభ్యర్థులు ఆన్లైన్లో ఈ నెల 30-జనవరి-2026 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అన్ని వర్గాల అభ్యర్థులు కనీసం ఏదైనా జనరల్ లేదా ప్రొఫెషనల్ కోర్సులలో డిగ్రీ పూర్తి చేసిన వారై ఉండాలని, వార్షిక ఆదాయం మూడు లక్షలలోపు ఉండాలని తెలిపారు. కళాశాలల్లో అడ్మిషన్ కలిగి, చదువు కొనసాగిస్తున్న వారు, ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు దరఖాస్తు చేసుకోవద్దని స్పష్టం చేశారు. ప్రవేశ పరీక్ష 08-ఫిబ్రవరి-2026 న నిర్ణీత సెంటర్ లో ఆఫ్ లైన్ ద్వారా ఉ.11.00 గం. నుండి మ.1.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వంద మంది అభ్యర్థులకు 20-ఫిబ్రవరి-2026 నుంచి 19-జులై-2026 వరకు ఉచిత రెసిడేన్షియల్ కోచింగ్ ఇస్తారని తెలిపారు.

ఇతర వివరాలకు డైరెక్టర్ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 9396621492 లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి బి శశికళ, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస రావు , హౌస్సింగ్ పి. డి రాజ్ కుమార్ ,సూపరిశీడెంట్ సుధీర్ కుమార్ ఎస్సి కార్పొరేషన్ సుపెరిండెంట్ గోవర్ధన్ రెడ్డి , దేవరకొండ ఎ ఎస్ డబ్ల్యూ కరుణ శ్రీ , ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి . నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# నన్ను రాజకీయంగా బలి చేయడానికే కర్ల రాజేశ్ మరణం

## ఉత్తమ్ దంపతుల ప్రోద్బలంతోనే ఈ హత్య

## కర్ల రాజేష్ ది ముమ్మాటికి పోలీస్ హత్యనే

## అఖిలపక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ టౌన్, జనవరి 21 (ప్రజా జ్యోతి):**

బొల్లం మల్లయ్య యాదవ్ అనే వ్యక్తిని రాజకీయంగా బలి చేయడానికి ఉత్తమ్ దంపతుల ఆదేశాలతోనే అమాయకుడైన దళిత యువకుడు కర్ల రాజేష్ ని పోలీసులు చిత్ర హింసలకు గురిచేసి అతని హత్యకు కారణమయ్యారని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ కారకులైన పోలీసులపై మరియు ఇతర శాఖల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కోదాడ పట్టణంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా ఏర్పాటు చేసిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు, కోదాడలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, కేవలం సీఎం రిలీఫ్ ఫండ్?కు సంబంధించిన 12 లక్షల రూపాయల విషయంలో కార్ల రాజేశ్ అనే ఒక దళిత యువకుడిని లక్ష్యంగా చేసుకుని అతన్ని చిత్రహింసలకు గురిచేసిందని విమర్శించారు.ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉత్తమ్ దంపతుల ప్రత్యక్ష--పరోక్ష ప్రోద్బలం ఉందని, వారి ఆదేశాల మేరకే స్థానిక పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ దళిత--బహుజన యువకులను వేధింపులకు గురిచేశారని ఆరోపించారు.కేవలం 1 లక్ష రూపాయలకు సంబంధించిన అంశంలో కర్ల రాజేష్?ను పోలీస్ స్టేషన్?కు పిలిపించి 30 రోజుల పాటు నిర్బంధించి, శారీరకంగా మరియు మానసికంగా తీవ్రంగా హింసిస్తూ, ఈ కేసులో మల్లయ్య యాదవ్ పేరు చెప్పాలని పోలీసులు బలవంతం చేశారని తెలిపారు. రాజేష్ తన పేరు చెప్పకపోవడంతోనే మరింత చిత్రహింసలకు గురిచేసి చివరకు అతని ప్రాణాలు తీశారని ఆవేదన వ్యక్తం చేశారు.

జీవితంలో ఏ సంఘటనకైనా కృంగిపోని నేను రాజేశ్ మరణంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాను. ఒక దళిత యువకుడు రాజేశ్ అనే వ్యక్తిని ఈ రాజ్యం హత్య చేసిందని, ఈ విషయంకు రాజకీయ రంగు అంటుకోకూడదని మనసులో బాధ ఉన్నా రాజేశ కుటుంబానికి న్యాయం జరగాలని అంత్యక్రియల్లో కూడా పాల్గొనలేదు ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు.ఇంత పెద్ద సంఘటన జరిగిన తర్వాత కూడా ప్రభుత్వంలో కూడా స్థానిక ప్రజాప్రతినిధులలో కూడా చలనం రాలేదు. మాదిగ జాతిపిత,



పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ స్వయంగా రంగంలోకి దిగి పెద్ద పెద్ద దర్యాప్తు సంస్థలు చేయలేని విధంగా స్పష్టమైన ఆధారాలు సేకరించి ప్రభుత్వానికి సమర్పిస్తే కానీ ప్రభుత్వంలో చలనం రాలేదు.స్పష్టమైన ఆధారాలు చూపించినప్పటికీ, రాజేశ్ మరనానికి ప్రత్యక్ష కారకులైన ఎస్సై సురేశ్ రెడ్డి పై చర్యలు తీసుకోకుండా సంబంధం లేని పోలీసు అధికారుల మీద తూతూ మంత్రంగా చర్యలు తీసుకున్నారని, చనిపోయి ఇప్పటికీ 60 రోజులు గడుస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టినా ఎస్సై సురేశ్ రెడ్డి పై చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటున్నది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు కాదా అని ప్రశ్నించారు.రాజకీయంగా నన్ను అణగదొక్కాలని ఉత్తమ్ గత 20 సంవత్సరాలుగా చేయని ప్రయత్నం లేదని, అవేవి సఫలం కాకపోవడంతో ఇలాంటి చిల్లర ప్రయత్నాలు చేశారని, రాజకీయంలో కోట్ల రూపాయలు నష్టపోయిన నేను ఈ 12 లక్షల రూపాయలకు ఆశపడ్డానంటే ప్రజలు ఎలా దీనిని నమ్ముతారని ఉత్తమ్ దంపతులను ప్రశ్నించారు.రాజేశ్ కుటుంబానికి న్యాయం జరిగే విషయంలో మా పోరాటాలు మేము నిర్వహిస్తామని, అలాగే మంద కృష్ణ మాదిగ ఏ పిలుపునిచ్చినా దానికి మా పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

# పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

చొరవ, నేరస్తులకు కోర్టుల ద్వారా శిక్షలు పడేలా చేపడుతున్న ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా పోలీస్ శాఖ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ ప్రజల విశ్వాసం పొందేలా పనిచేయాలని సూచించారు. పెరుగుతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వాటి నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. నిఘా వ్యవస్థలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, కమ్యూనిటీ పోలీసింగ్? లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. నేరం చేసినవారికి శిక్ష, నేరం చేయని వారికి రక్షణ అన్న లక్ష్యంతో పోలీస్ శాఖ పని చేయాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ నాణ్యమైన, సత్వర సేవలు అందించాలని అన్నారు. పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణను వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్?షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన రోడ్డు భద్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు.జిల్లాలో దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్?ను అప్రమత్తంగా నిర్వహించాలని, రౌడీ షీటర్లు, అనుమానితులు, పాత నేరస్థులపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.సైబర్ నేరాలు, ఆన్?లైన్ బెట్టింగ్, లోన్ యాప్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే అక్రమ గంజాయి, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తిపరమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా మౌఖికంగా సమాచారం అందిస్తే, మహిళలు, చిన్నారులు తదితర బాధితులు ఇకపై పోలీస్ స్టేషన్?కు వెళ్లకుండానే వారి ఇంటి వద్దే ఎఫ్?ఐఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకొచ్చిందని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ విధానం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్. బి డిఎస్పీ మల్లారెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్?బీ డీఎస్పీ రవి, సీఐలు, ఎస్?ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

## సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

**మిర్యాలగూడ, జనవరి 21,( ప్రజాజ్యోతి ):**




నిబంధనలకు వ్యతిరేకంగా వాణిజ్య సముదాయాల్లో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులను నియంత్రించాలని,రోగాల పేరుతో పేదలను దోచుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ ని కలిసి ఫిర్యాదు చేశారు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ పట్టణంలో వైద్యం పక్కావ్యాపారంగా మారిపోయిందని ప్రైవేట్ ఆస్పత్రులయాజమాన్యాలు రోగులను ఆర్థికంగా పీల్చిపిప్పి చేస్తున్నాయన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని చిన్నపాటి రోగాన్ని కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. జ్వర బాధితులు వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే రక్త పరీక్షల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. వేలకు వేలు ఫీజులు తీసుకుంటూ కనీసం ల్యాబ్ ల్లో, ఆస్పత్రుల్లో కానీ ఫీజుల పట్టికను ఎక్కడ కూడా ఏర్పాటు చేయడం లేదని ఆరోపంచారు. వైద్యానికి ఒక్కొక్క ప్యాకేజీ నిర్ణయించి రోగులనుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులపై తనిఖీలు నిర్వహించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, ఎస్పీ నాయుడు,దొనేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన సామాజిక ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బర్రె సుదర్శన్





**భువనగిరి జనవరి 21**

(ప్రజాజ్యోతి)"ప్రజా జ్యోతి దినపత్రిక"నూతన సంవత్సర క్యాలెండర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమెటీ ఆఫీషియల్ మెంబర్ బర్రె సుదర్శన్ సామాజిక కార్యకర్తబుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ "ప్రజలకు ప్రభుత్వానికి వారధి" గా ఉంటూ ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేసే పత్రికలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయ న్నారు. ప్రజా జ్యోతి జర్నలిస్టులు మహ్మద్ ఇంతియాజ్ అండ్ మహ్మద్ ఇస్తియాక్ లు భువనగిరి ప్రాంతంలో జర్నలిస్టులుగా, సామాజిక కార్యకర్తలుగా ఎన్నో కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకున్నారని వారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యలు వెలికితీసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు,నాయకులు కంచి మల్లయ్య,పెరుమాండ్ల యాదగిరి,బాకారం లావణ్య బుద్ధుల సునీత,కొమిరె అఖిల తదితరులు పాల్గొన్నారు.

# అనుకున్న లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలి .

## సర్పంచ్ మారోజు పార్వతమ్మ.

**నడిగూడెం, జనవరి 21, ప్రజా జ్యోతి:**

మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కరివిరాల గ్రామ సర్పంచ్ మారోజు పర్వతమ్మ నిర్వాహకులను కోరారు. మంగళవారం నడిగూడెం మండల కరివిరాల నర్సరీలో మొక్కల పెంపకంకు సంబంధించిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంపకంలో జాగ్రత్తలు పాటించి, అనుకున్న లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, బిఆర?స్ గ్రామ శాఖ అధ్యక్షుడు గార్లపాటి సురేందర్ రెడ్డి, షేక్ జానీ పాషా, గద్దల పుల్లయ్య, కమల్ రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు..



# ఘనంగా మాజీ సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి జన్మదిన వేడుకలు



**భువనగిరి,రూరల్ జనవరి 21**

(ప్రజాజ్యోతి)తిమ్మాపురం గ్రామ పెద్దలు భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డిజన్మదిన వేడుకలు వారి కొడుకు సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిచడం జరిగింది. ఈ సందర్భంగా బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులు పలువురు ప్రముఖులు ఎడ్ల సత్తి రెడ్డి ని సన్మానించి శుభా కాంక్షలు తెలియజే శారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనే యులు,సమీబాయ్ మోర నర్సి రెడ్డి,దొంకేన అశోక్ మోర రాంరెడ్డి,వళ్ళందస్ పరమేష్,జిన్న నర్సింహ హరిబాబు,రావుల మహిపాల్ బాబా,అనీల్,మల్లేష్,మహేందర్,మహేష్,రాము సుధాకర్ మార్కండేయ,గోపి,మునీర్ పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలభిషేకం

ఆలేరు జనవరి 21 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ బాదురుపేట ను గ్రామపంచాయతీ గా ఏర్పాటు చేస్తానని మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెంట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేసి వారి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వట్టి పెల్లి శ్రీనివాస్, కుల సిద్ధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు



# తిమ్మాపురం గ్రామం లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం జరుగుతుంది..ఆర్డీఓ కృష్ణ రెడ్డి హామీ

**భువనగిరి, రూరల్ 21ప్రజాజ్యోతి**

భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి ఆధ్వర్యంల తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి అధ్యక్షత న ఆర్డీఓ క్రిష్ణా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్డీఓ కృష్ణ రెడ్డి తో మాట్లాడుతూ మాకు కేటాయించిన పునరా వాసం,నూతన గ్రామంలో అందరూ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నందున అందరికి నల్లాలు (మంచి నీళ్ళు) వచ్చేవిదంగా కృషి చేయాలని కోరారు. మరియు సెక్టార్ 1 కి సంబంధించిన,రోడ్డు సమస్య ఉన్నందున భూమి ఇచ్చే రైతులు,కూడా సానుకూలంగా ఉన్నందున రోడ్డు సమస్యను పరిష్కారించాలని కోరారు. మరియు 5వ సెక్టార్ లో నిర్వాసితులు,ఇండ్ల నిర్మాణం చేపడుతున్నందున స్మశాన వాటికను తొలగించాలని కోరారు. నూతన గ్రామానికి సమీపంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీ ద్వారా కాలుష్య రహిత దుర్గంధం వస్తుందని ఆ ఫ్యాక్టరీ ని,తొలగించాలని అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీఓ తక్షణమే స్పందించి నీటి సరఫరా అధికారులతో ఫోన్లో మాట్లాడి,వారంరోజుల్లో నూతన పునరావాస నూతన గ్రామంలో నల్లాలు ఏర్పాటు చేసి మంచి నీళ్ళు వచ్చే విదంగా,ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సెక్టార్ 1 కి రోడ్డు సమస్యపై అక్కడే ఉన్న రైతుతో మాట్లాడి,త్వరలో నూతన గ్రామాన్ని రెవిన్యూ అధికారులతో సందర్శించి రోడ్డు సమస్యను పరిష్కరి స్తామని




అన్నారు. సెక్టార్ 5 లో ఉన్న,స్మశాన వాటికను కూడా తొలగించే విదంగా కృషి చేస్తామని అన్నారు. మీకు సంబంధించిన సమస్యల న్నింటిపై,త్వరలో కలెక్టర్ తో సర్పంచ్ ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేయించి సమస్యలు అన్నీ,నెరవేరుస్తామని సర్పంచ్ కి గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను నిర్మూలించాలి

## - నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి



**హాలియా,జనవరి21(ప్రజా జ్యోతి)**

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు.బుధవారం




ఆశ్రీత స్వచ్ఛంద సంస్థ పిల్లల హక్కుల ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్స్ సహకారంతో హాలియా పట్టణంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం ఏర్పాటుచేసిన బాల్య వివాహ విముక్త్ ప్రచార రథాన్ని ప్రారంభించి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి గోడపత్రిక? విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు సాంఘిక దురాచారమన్నారు.18 సంవత్సరాల వయస్సు నిండకుండా బాలికలకు ఎట్టి పరిస్థితుల్లో వివాహం చేయరాదని తెలిపారు.జిల్లాలో ప్రతి బాలిక ఒక రోల్ మోడల్ గా ఎదగాలని పురుషులతో సమాన అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు.మంచి భవిష్యత్ కోసం బాలికలు బాగా చదవాలన్నారు.బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం కృషి చేస్తున్నాయని తెలిపారు. సమాజంలో చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల బాల్య వివాహ విముక్త్ భారత్ క్యాంపెయిన్ లో భాగంగా ఆశ్రీత సంస్థ యాత్ర చేపట్టడం అభినందనీ యమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, మాలే సత్యనారాయణ రెడ్డి,సర్దార్ నాయక్,న్యాయవాది శేఖర్,ఇంద్రారెడ్డి,కోఆర్డినేటర్ శోభారాణి,రమేష్,చినరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



**నార్కట్ పల్లి, జనవరి 21 ( ప్రజా జ్యోతి):**

ఈనెల 23 నుండి 30వ తారీకు వరకు జరగబోవు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను నల్లగొండ జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సల్వాది మోహన్ బాబు, చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, మాజీ చైర్మన్ రేగట్టే రాజ శేఖర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ వారాల రమేష్, రేగట్టే నవీన్ రెడ్డి, గడుసుశశిధర్ రెడ్డి, చీర లింగస్వామి, మూడో వార్డు సభ్యులు కూకుంట్ల శ్రీకాంత్, శంకర్, సాయి, సతీష్, శివాజీ పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక కాలమాలని ఆవిష్కరించిన తహసిల్దార్ వెంకటేశ్వరరావు



**నార్కట్ పల్లి, జనవరి 21 ( ప్రజా జ్యోతి)**

: సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ను నార్కట్ పల్లి మండల తహసిల్దార్, ఎల్ వెంకటేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సూర్య దినపత్రిక నిష్పక్షపాతంగా వార్తలను రాస్తూ ప్రజల మన్ను నా పొందుతున్నదనిన్నారు. పత్రికలు ప్రజల మనోభావాలను, ఆకాంక్షలను, ఆశయాలను, ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న పత్రికలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక మండల రిపోర్టర్ గర్దాసు వెంకటేశ్వర్లు, ప్రజా జ్యోతి దినపత్రిక రిపోర్టర్ గుండెబోయిన సత్యనారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### చిలుకు ఫౌండేషన్ చైర్మన్ నిరోష స్వామి





**ఆలేరు జనవరి 21( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శరాజిపేట గ్రామంలో చిలుకు యాదగిరి జ్ఞాపకార్థంగా చిలుకు ఫౌండేషన్ చైర్మన్ నీరషా స్వామి క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎస్ హెచ్ ఓ యాలాద్రి, జిహెచ?ంసి స్టాండింగ్ కౌన్సిల్ లీగల్ అడ్వైజర్ ఐల కొమరయ్య, గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం పొందుతాయి అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తూ యువతను సరైన మార్గంలో నడిపిస్తున్న చిలుకు ఫౌండేషన్ సేవలు ఆలోచనలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంతి మధు, ఉప సర్పంచ్ శ్రీధర్, ఎస్ ఐ వినయ్ కుమార్, టిఆర?స్ మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య, మాజీ ఉప సర్పంచ్ కంతి మహేందర్, డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, నాగరాజు, మహేందర్ ,నాగరాజు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా ఆన్ లైన్ విధానం తొలగించాలంటూ సబ్ కలెక్టర్ కు సీపీఐ నాయకుల వినతి

**మిర్యాలగూడ, జనవరి 21,(ప్రజాజ్యోతి):**

యుద్ధ ప్రాతిపదికన రైతులకు యూరియా అందించాలని, ఆన్లైన్ విధానం తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారంమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కి మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూమిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో యాసంగి సీజన్లో వరినాటు వేసి దాదాపు 20 నుండి 25 రోజులు కావస్తుందని, రైతులకు సకాలంలో యూరి అందక అనేక ఇబ్బందు లకు గురవుతున్నార న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలని చెప్పటంతో స్మార్ట్ ఫోన్లో ఉన్న రైతులు యూరియా బుకింగ్ చేసుకుంటే రైతులు ఉన్న గ్రామం కాకుండా చుట్టుపక్కల 15 నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలలో యూరియా వచ్చిందని మీరు అక్కడికి పోయి తీసుకోమని చెప్తున్నారని రైతులు యూరియా తెచ్చుకోలేక అనేక తంటాలు పడుతున్నా రన్నారు. కొంతమంది రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్ లేక బుకింగ్ చేసుకునే వీలు లేదని, నేటికీ వారు ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ఆన్లైన్ సిస్టమ్ ను రద్దుచేసి నేరుగా రైతులకు అన్ని గ్రామాలకు వ్యవసాయ అధికారుల ద్వారా యూరియా సప్లైఅయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ లో యాసంగికి సరిపడా యూరియా ఉన్నదని ఊకదంపుడు మాటలు చెబుతున్నారు తప్పా రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికనా నేరుగా రైతులకు యూరియా అందించే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ,వేములపల్లి సిపిఐ మండల కార్యదర్శులు అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి,కొండేటి సైదులు, ప్రవీణ్,నాగేష్, మున్ని,నాగునాయక్ తదితరులున్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో డబ్బు మద్యం కులం మతం తో వచ్చే అభ్యర్థులను ఓడించండి

**కమ్యూనిస్ట్ లను గెలిపించండి**

**ఎండి జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి**

**ఆలేరు జనవరి 21 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సిపిఎం పట్టణ కమిటీ సమావేశము వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే ఎర్రజెండా బిడ్డలను గెలిపించాలని డబ్బులు-మందుతో ప్రలోభపెట్టే వారిని ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీలలో పరిపాలన అస్తవ్యస్తం గా ఉందని మున్సిపాలిటీలకు సొంత భవనాలు చెత్త డంపింగ్ యార్డులు లాంటి కనీస వసతులు లేకుండా మున్సిపాలిటీలు ప్రజలకు ఎలా సేవలు అందిస్తాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు ఎన్నికల రాగానే డబ్బు సంచుల తోటి రాజకీయాల్లోకి వచ్చే దొంగ నాయకులను భూదండగాలను బుద్ధి చెప్పాలని నిరంతరం ప్రజల కోసం శ్రమించే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. తమ సొంత ప్రయోజనాల కోసం ఎన్నికల అప్పుడు డబ్బు మద్యం కులం అనే సంకుచిత మనసుతో రాణించాలని చూసే నాయకులకు ఓటుతో గుణపాఠం చెప్పాలని అన్నారు .జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ అన్ని మున్సిపాలిటీలలో తమకు ప్రాతినిధ్యం వహించే విధంగా పోటీ చేస్తుందని ఎర్రజెండా బిడ్డలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, సిపిఎం జిల్లా నాయకులు మొరీగాడి రమేష్ ,ఘనగాని మల్లేష్ ,తాళ్లపల్లి గణేష్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పొలు ,బొప్పిడి యాదగిరి, గొడుగు శాంత నరేష్ పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు మీడియా సహకారం అవసరం

**ట్రాఫిక్ నియమాల పాటింపు పై విస్తృత ప్రచారం చేయాలి**

**సిఐ వెంకటేశ్వర్లు**

మోత్కూరు జనవరి 21 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ట్రాఫిక్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని మోత్కూరు సిఐ సి. వెంకటేశ్వర్లు అన్నారు. మోత్కూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలు--పట్టణాలు అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించేలా విస్తృత ప్రచారం అవసరమని పేర్కొన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీసే అవకాశమున్నందున, రోడ్డు నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ, ప్రజల్లో భద్రత పట్ల చైతన్యం కల్పించేందుకు మీడియా--పోలీసులు సమన్వయంతో పనిచేస్తే రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని పాటించాలి..

## సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి..

**భువనగిరి,జనవరి 21**



(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లాలోని 6 మున్సిపాలిటీలలో బిఆర?స్- బీజేపీని ఎదుర్కొ నేందుకు కాంగ్రెస్,సిపిఐ పొత్తు,మరింత బలంగా కొనసాగించాల్సిన అవసరం ఉందని,కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని పాటించాలని అందుకు ఆయా మున్సి పాలిటీ పరిధిలోని శాసన సభ్యులు, ఎంపీలు చొరవ చూపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం రోజున సిపిఐ జిల్లా కార్యాల యంలో జిల్లా కార్యవర్గ సమావేశం పల్లె శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల నుండి కాంగ్రెస్తో ఈ రాష్ట్రంలో అవగాహనతో ఉన్న నేపథ్యంలో,మున్సిపల్ ఎన్నికలలో కూడా కలిసి పనిచేయడానికి సిపిఐ సిద్ధంగా ఉశీదని,సిపిఐ కి బలం ఉన్నచోట మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే స్థానాలకు సీట్ల సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని,కాంగ్రెస్తో పాటు సిపిఎం పార్టీలతో కలిసి మున్సిపల్ ఎన్నికల్లో ముందుకు వెళ్తామని, త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలలో నిత్యం ప్రజల కోసశీ పోరాటాలు ఉద్యమాలు నిర్వహించే ప్రజల గొంతుకగా నిలుస్తున్న సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ చెడ చంద్రయ్య,రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, కురిమిద్ద శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, కళ్లెం కృష్ణ,కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్,ఉప్పల ముత్యాలు,ఏశాల అశోక్ చిగుర్ల లింగం, తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ కు వీడుకోలు సన్మాన సభ



**ఆలేరు జనవరి 21 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కమిషనర్ గా బర్ల శ్రీనివాస్ ఇంతకాలం బాధ్యతలు స్వీకరించి మున్సిపల్ కమిషనర్ల బదిలీల్లో భాగంగా హుజూర్నగర్ కు బదిలీపై వెళ్తున్న వారికి మేనేజర్ జగన్మోహన్ వీడుకోలు సన్మాన సభ నిర్వహించి శాలువతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్, వార్డు ఆఫీసర్లు, జూనియర్ అకౌంటెన్సు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు లేని ప్రయాణం చేద్దాం

**రోడ్డు భద్రత ఉత్సవాలలో ఎస్సై జగన్**

**సంస్థాన్ నారాయణపురం,**


జనవరి 21, (ప్రజాజ్యోతి) : ప్రమాదాలు లేని ప్రయాణాలను సాగించడానికి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలని సంస్థాన్ నారాయణపురం మండల ఎస? జగన్ కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామంలో బుధవారం రోడ్డు భద్రతా ఉత్సవాలలో భాగంగా వాహనదారులకు ఎస్సై జగన్ పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్లను, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ లను ధరించాలని, రాంగ్ రూట్ లో వెళ్ళవద్దని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని సూచించారు. 18 సంవత్సరాలు పైబడి, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. ప్రమాదాలను కొని తెచ్చుకొని విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని కోరారు.



# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ

**భువనగిరి,జనవరి 21( ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణంలోని ఎలిమినేటి మాధవ రెడ్డి మైనారిటీ షాదీఖానా లో హెచ్ ఎం డి ఏ నిధులతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సీసీ,రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,డీసీసీ మాజీ



ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ ఈ సందర్భంగా గ్రంధాలయ చైర్మన్ మాట్లాడుతూ మైనారిటీ షాదీఖానా లో సీసీ రోడ్లు మరియు,శానిటేషన్,మోరీలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని షాదీఖానా లో పెళ్లి చేయాలంటే తీవ్ర నరకం అనుభవిస్తున్నారని ఎమ్మెల్యే అనిల్ రెడ్డి కి వివరించడం జరిగిందని అన్నారు.వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసి మైనారిటీ షాదీ ఖాన అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసారని అన్నారు. అదే విధంగా 2ఎకరాలలో నూతన షాదీఖానా నిర్మాణం చేసి ఇస్తానని వాగ్దానం చేసారని మైనారిటీ ల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారుఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ షరీఫ్,షాదీ ఖాన చైర్మన్,ఎండీ ఏజాస్, ఇబ్రహీం బియా బాని శేక్ మీరా డైరెక్టర్ లు,అజర్,ఇంతియాజ్ హఫీజ్,యువజన నాయకులు ఎండీ బురాన్,తదితర నాయకులు పాల్గొన్నారు.



# శిక్షణ తరగతులు ఉపయోగించుకొని పదిలో మంచి ఫలితాలు పొందాలి - ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, జనవరి 21,( ప్రజాజ్యోతి ):**

పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ తరగతులు ఉపయోగించుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ కోరారు. బుధవారం బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వసతి గృహాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రేరణ మరియు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఎ.సంజీవయ్య, మిర్యాలగూడ



సహాయ అభివృద్ధి అధికారి పి. ఎస్తేర్, ఉపాధ్యాయులు కృష్ణకాంత్, సైదాచారి, ఎండి జావిద్, పలు హాస్టల్స్ సంక్షేమ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒకటో వార్డులో చీరల పంపిణీ



**ఆలేరు జనవరి 21 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లో బుధవారం మాజీ కౌన్సిలర్ చింతలపాని సునీత శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మహిళలకు చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

## ముఖ్య అతిధులుగా హాజరైన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు భువనగిరి డివిజన్ ఆర్డీఓ కృష్ణ రెడ్డి

**భువనగిరి,జనవరి 21**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ గెజిటెడ్, నాన్ గెజిటెడ్,ఉద్యోగుల సంఘం అధికారుల నూతన డైరీ 2026,క్యాలెండర్ ను బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),యాదాద్రి భువనగిరిభాస్కర్ రావు ఆర్డీఓ కృష్ణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగులు క్రమశిక్షణ తో పనిచేస్తూ రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో నిలిపినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ జిల్లాలోని ఉద్యోగులు జె.ఏ.సి. చైర్మెన్,మందడి ఉపేందర్ రెడ్డి అధ్వర్యంలో ఒకే తాటిపై నిలిచి ముందుకు నడుస్తు న్నారని,ఇది ఎంతో మంచి పరిణామమని తెలుపుతూ, జిల్లాలోని,ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సంధర్భంగా ఉద్యోగ సంఘ నాయకులుమందడి ఉపేందర్ రెడ్డిని ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి,తెలంగాణ ఉద్యోగ జాయింట్ ఆక్షన్







కమిటీ చైర్మన్ యదాద్రి భువనగిరి,తెలంగాణ గజిటెడ్,అధికారుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మందడి ఉపేందర్ రెడ్డి డి.ఆర్.డి.ఓ నాగిరెడ్డి టి.జి.ఓ యదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,జగన్మోహన్ ప్రసాద్,కార్యదర్శి శ్రీనివాస్ తెలంగాణ నాన్ గెజిటెడ్ అధ్యక్షులు ధరణికోట భగత్ సెక్రటరీ,ఎండీ కదీర్ కోశాధికారి కె.శ్రీకాంత్,ఉ పాధ్యక్షులు పెండెం శ్రీనివాస్,ట్రెసా అధ్యక్షులు యం.కృష్ణ కార్యదర్శి ఆర్.శ్రీకాంత్ పంచాయతీ కార్యదర్శుల అద్యక్షులు శశికాంత్ గౌడ్ రమాదేవి, శైలజ, చైతన్య శోభ,యశోధా, ఆనంద్,కటకం సిద్దేశ్వర్,ఆసిప్, మోహన్ కుమార్,శ్రావన్ కుమార్ చంద్రారెడ్డి మరియు జిల్లా అధికారులు,టిజిఓ, పాల్గొన్నారు.

# రోడ్డు నియమాలు పాటిస్తేనే ప్రాణాలకు భద్రత

## డిఎస్పిఆర్ శ్రీనివాస్ రెడ్డి

## కోదాడలో 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ర్యాలీ

**కోదాడ టౌన్, జనవరి 21 (ప్రజా జ్యోతి):**

రోడ్డు నియమాలు కచ్చితంగా పాటించినప్పుడే ప్రాణాలకు భద్రత ఉంటుందని కోదాడ సబ్? డివిజన్ డీఎస్పీ ఆర్. శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా బుధవారం 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని కోదాడ పట్టణంలో నీ బస్టాండ్ నుంచి పెద్దమసీదు వరకు ర్యాలీగా సాగిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరి, సీట్?బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపరాదని, వేగ నియంత్రణ పాటించాలని ర్యాలీలో పాల్గొన్నవారు నినాదాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ ర్యాలీలో కిడ్స్ కాలేజీ, సనా కాలేజీ విద్యార్థులతో పాటు జీవీ మాల్, పీపీఆర్ మాల్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్? సేఫ్టీ సందేశాన్ని బలంగా చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ సీఐ కే. శివశంకర్, మోటార్ వెహికల్ ఇన్?స్పెక్టర్ షేక్ జిలాని, ఆర్టీసీ డిపో మేనేజర్, హైస్కూల్ ప్రిన్సిపల్ సలీం షరీఫ్, ట్రాఫిక్ ఎస్సై బైరెడ్డి అంజిరెడ్డి పాల్గొని రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యమే ప్రమాదాలకు దారితీస్తుందని, ట్రాఫిక్





నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వారు సూచించారు. ఈ ర్యాలీ కోదాడ పట్టణంలో ప్రజలను ఆకట్టుకొని రోడ్డు భద్రతపై చైతన్యం తీసుకువచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

# సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 21, (ప్రజాజ్యోతి) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రైతులకు అందిస్తున్న యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం ఆయన సబ్సిడీపై వచ్చిన వివిధ రకాల వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేశారు. ప్రభుత్వాలు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద 50 శాతం సబ్సిడీ ద్వారా యంత్ర పరికరాలలో అందజేస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల వ్యవసాయ అధికారులు పూజ, నాగరాజు, సర్పంచులు ముత్యాల అంజయ్య, ఉప్పల రమేష్, తోటకూరి శంకర్, సాతిరి శ్రీధర్, జువ్వి నరసింహ, మార్కెట్ డైరెక్టర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దల బాబు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటాం

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, జనవరి 21 (ప్రజాజ్యోతి)**

మున్సిపల్ ఉద్యోగి, భూదాన్ పోచంపల్లి పట్టణం నాలుగో వార్డు ఇందిరా నగర్ కాలనీకి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు పెద్దల బాబు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. బుధవారం నిర్వహించిన అంత్యక్రియల్లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పిల్లల విద్యాభ్యాసానికి సహాయం చేయడంతో పాటు మృతుని భార్యకు ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ హామీని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తడక వెంకటేష్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ కూడా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పెన్నిధి అని, పేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా పార్టీ వెన్నంటే ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కుక్క బాల నరసింహ, నాలుగో వార్డు ఇన్?చార్జి కుక్క కుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దల సుధాకర్, నాయకులు కొమ్ము లక్ష్మీనారాయణ, ఏర్ర బిక్షపతి, కరగల్ల కుమార్, నల్ల నాగేశ్వర్, కుక్క బిక్షపతి, కుక్క బాలరాజ్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో మాలలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

**మాలలను ఓటు బ్యాంకుగా చూడొద్దు.. పదవుల్లో వాటా కావాలి**

**మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పిడతల శ్రీను**



**కోదాడ టౌన్, జనవరి 21 (ప్రజా జ్యోతి):**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మాల సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పిడతల శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం కోదాడలోని మాలపల్లి అంబేద్కర్ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేసిన తరుణంలో మాలలకు దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా తగిన ప్రాధాన్యత కల్పించడంతోపాటు కోదాడలో ఎస్సీలకు కేటాయించిన ఐదు వార్డుల్లో కనీసం రెండు స్థానాలను మాలలకు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. ఇప్పటివరకు కోదాడలో మాలలకు రాజకీయంగా అన్యాయమే జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటూ, పదవుల పంపకంలో మొండిచేయి చూపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో లచ్చిమల్ల రామ్మోహన్, కామల్ల ప్రవీణ్, అంజి, గాదారి మధు తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన్ వర్మకు ఘన సన్మానం

**జనార్ధన్ వర్మ ఎన్నిక ఏకగ్రీవం.నాయకుల హర్షం**

**కోదాడ టౌన్, జనవరి 21 ( ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పత్తిపాక జనార్ధన్ వర్మను బుధవారం కోదాడలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని 22వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన జనార్ధన్ వర్మకు జిల్లా స్థాయి బాధ్యతలు దక్కడం పట్ల కుల పెద్దలు, పార్టీ శ్రేణులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు ఆయనను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కుల బాంధవులందరినీ కలుపుకొని సంఘ పటిష్టతకు కృషి చేస్తానని ఈ సందర్భంగా జనార్ధన్ వర్మ పేర్కొన్నారు. తనకు శుభాకాంక్షలు



తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ రహీం,తొగరు మధు, సైదులు,వెంకట్ రావు,చలమారెడ్డి ,వీరారెడ్డి,రాఘవయ్య,శ్రీనివాసరెడ్డి ,గుడిమెట్ల వెంకటేశ్వర్లు ,గోపిరెడ్డి ,తిమ్మారెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ జేఈఓ గా శరత్ నియామకం పట్ల పలువురి హర్షం

**మిర్యాలగూడ,జనవరి 21,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండలం పార్తునాయక్ తండ కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ ఆడోత్ శరత్ ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విద్యా వైద్యం,విభాగాల జాయింట్ ఎగ్జిక్యూటివ్ అధికారి (జేఈఓ) గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ సి ఎస్ విజయానంద్ ఈనెల 20న జీవో జారీ చేశారు.బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి 1 ఏడాది పాటు శరత్ పదవిలోకొనసాగనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా పనిచేస్తూ డాక్టర్ శరత్ జూలై నెలలో రిటైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 19 ఆగస్టు 2025 న తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి కార్పొరేషన్ (తెలంగాణ రెనువబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) చైర్మన్ గానియమించారు. తెలంగాణ రాష్ట్రం 2005 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన డాక్టర్ శరత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు అత్యంత సన్నిహితంగా మెలిగిన అధికారులలో ఒకరుగా పేరుపొందారు. డాక్టర్ శరత్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం లో (కుప్పం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ) కాడ ప్రత్యేక అధికారిగా పనిచేశారు. టీటీడీ జేఈఓగా డాక్టర్ ఏ.శరత్ నియామకం కావడం పట్ల ఉమ్మడి నల్గొండ జిల్లా గిరిజన అధికారులుప్రజాప్రతినిధులు,ప్రజలు,మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సీతారాం నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ ఆనంద్ నాయక్, న్యాయవాది శ్రీధర్ గౌడ్,కె.మాత్రు నాయక్, జైత్రం నాయక్, మహేందర్ నాయక్, డాక్టర్ జితేందర్ నాయక్, శశిధర్ నాయక్ తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేసి,అభినందనలు తెలియజేశారు.



## నందికొండ మున్సిపల్ కమిషనర్ వేణు బదిలీ

**నందికొండ కమిషనర్ గా డి.మురళి**

**అచ్చంపేట కమిషనర్గా చింతా వేణు**

**ఘనంగా వీడ్కోలు పలికిన మున్సిపల్ సిబ్బంది**

**నాగార్జునసాగర్ జనవరి 21 (ప్రజా జ్యోతి)**

నందికొండ మున్సిపల్ కమిషనర్?గా విధులు నిర్వహిస్తున్న వేణు బదిలీ అయ్యారు బుధవారం ఆయనను అచ్చంపేట మున్సిపాలిటీకి బదిలీ చేస్తూ రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది,అదేవిధంగా ప్రస్తుతం అచ్చంపేట మున్సిపల్ కమిషనర్? గా విధులు నిర్వహిస్తున్న డి మురళిని నందికొండ మున్సిపాలిటీకి బదిలీ చేశారు, ఈ మేరకు పురపాలక శాఖ ఉన్నతాధికారు లు ఉత్తర్వులు విడుదల చేయడంతో,నేటి నుండే ఈ బదిలీలు అమల్లోకి వచ్చినట్లు



మున్సిపల్ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది బదిలీపై వెళుతున్న కమిషనర్ కు సాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేసి వీడ్కోలు పలికారు,అలాగే మున్సిపల్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉమామహేష్ సూర్యాపేటకు బదిలీ అయ్యారు,ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు సాల్వతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వార్డ్ అధికారులు శ్రీనివాసరావు,కార్యాలయ సిబ్బంది సైదారావు,మహేష్,బాలాజీ,హరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# ఇంకా సద్దుమణగని బిల్డింగ్ వివాదం

## సబ్ రిజిస్టర్ అధికారులు సిబ్బంది తీరును నిరసిస్తూ..!

## ఎన్ఎస్పి అధికారులు, సిబ్బంది నిరసన,ర్యాలీ





**మిర్యాలగూడ,జనవరి 21, ( ప్రజాజ్యోతి ):**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుఎన్ఎస్పి క్యాంపు ఆస్తులు కాపాడాలని, కూలి పోతున్న ఆఫీసుల కు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, శాఖేతరులకు భవనాలు ఇవ్వకుండా చూడాలంటూ అధికారులు, సిబ్బంది బుధవారం ర్యాలీ నిర్వహించి, అనంతరం సబ్ రిజిస్టర్ ఆఫీస్ కి కేటాయించిన భవనం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. మంగళవారం మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు కాలనీలో క్వార్టర్ కోసం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ, ఎన్ఎస్పి సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది మధ్య వివాదం చోటు చేసుకుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సబ్ కలెక్టర్ సమక్షంలో రాత్రి కి రాత్రే భవనాన్ని స్వాధీనం చేసుకొని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో ఎన్ఎస్పి అధికారులు, సిబ్బంది బుధవారం నల్లబ్యాడ్జిలు ధరించి ఎన?స్పి అతిథి గృహం నుండి ఎఇ-1 క్వార్టర్ వరకు ప్రదర్శన చేపట్టి భవనం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఎన?స్పి సబ్ డివిజన్ కార్యాలయ భవనం శిథిలావాస్థకు చేరుకోవడంతో క్యాంపు లోని ఖాళీగా ఉన్న ప్రస్తుత భవనంలోకిఎన్ఎస్పి సబ్ డివిజన్ కార్యాలయాన్ని మార్చి అందులోనే విధులు నిర్వహిస్తున్నామని కాగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు న్యాయని సబ్ రిజిస్ట్రార్ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్స్ వచ్చి ఎన?స్పి సబ్ డివిజన్ దస్త్రాలు, బీరువాలు బయట పెట్టి ఆక్రమించుకున్న సబ్ రిజిస్ట్రేషన్ సిబ్బంది తీరును ఎన?స్పీ అధికారులు, సిబ్బంది ఖండించారు. కార్యాలయం కావాలంటే సరైన పద్ధతిలో తీసుకోవాలని ఇలా ఆక్రమించడం మంచి పద్ధతి కాదన్నారు. ఇది ఇలా ఉంటే పట్టణం నడిబొడ్డున విలువైన జాగాలో ఉన్న ఎన?స్పి క్వార్టర్లు ఇప్పటికే చాలావరకు ప్రైవేట్ వ్యక్తుల చేతిలో అన్యాక్రాంతమయ్యాయని, గతంలో కొందరిని ఖాళీ చేయించినప్పటికీ, మరికొందరు కోర్టులకెక్కి దర్జాగా భవనాలలో ఉంటున్నారని, వారిని అడ్డుకోలేని,తొలగించలేని ఎన?స్పి,అధికారులు సిబ్బంది ప్రజా అవసరాల కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మరో శాఖకు భవనాన్ని అప్పగించడం పై రాద్ధాంతం చేయడం బిడ్డరంగా ఉందని పట్టణ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

# అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన

## మోటకొండూరు సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్




**ఆలేరు జనవరి 21( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రానికి నూతన భవన నిర్మాణానికి సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా కిరాయి భవనంలో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రానికి శాశ్వత భవనం నిర్మించుకోవడం వల్ల చిన్నారులకు మెరుగైన వసతులు అందుతాయి అన్నారు. అంగన్వాడి కేంద్రం ద్వారా గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పోషకాహారం ప్రాథమిక విద్య అందుతుందని శాశ్వత భవనం నిర్మాణంతో వారి భద్రత ఆరోగ్యం పై మరింత శ్రద్ధ తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంగల నికిత, వార్డు సభ్యులు సౌందర్య, జూకంటి మధు,బొట్ల పాండు, వంగపల్లి మహేందర్, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 28 నుంచి సర్వేల్ గ్రామంలో 4 రోజులపాటు.. శ్రీ రామలింగేశ్వర స్వామి 93వ వార్షిక బ్రహ్మోత్సవాల జాతర

**బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి దేవాలయ కమిటీ చైర్మన్ సుర్వి యాదయ్య గౌడ్**



సంస్థాన్ నారాయణపురం, జనవరి 21, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి 31 వరకు నాలుగు రోజులపాటు 93 వ వార్షిక బ్రహ్మోత్సవాలు జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ సుర్వి యాదయ్య గౌడ్ ప్రకటించారు. జిల్లాలోనే అతి పురాతనమైన దేవాలయాలలో సర్వేల్ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నదని ఆయన వివరించారు. గత 93 సంవత్సరాలుగా వార్షిక బ్రహ్మోత్సవాలను నిరవధికంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తూ దేవతా పూజలు, జాతర ఉత్సవాలు జరుగుతుండడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. జాతర సందర్భంగా గ్రామంలో వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 28వ తేదీన గణపతి పూజలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, స్వామి వారి కళ్యాణం జరుగుతుందని, ప్రతినిత్యం పూజలు జరుగుతాయని 30 న తేదీన రథోత్సవం, 31న చక్రతీర్థంతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. జాతర వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి అన్ని పార్టీల రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవాలయ కమిటీ చైర్మన్ సుర్వి యాదయ్య గౌడ్ కోరారు.

# ఎస్.జి.టి.యు సంఘం కాలమణి ఘన ఆవిష్కరణ

భూదాన్ పోచంపల్లి, జనవరి 21 (ప్రజాజ్యోతి)

ఎస్.జి.టి.యు సంఘం క్యాలెండర్ (కాలమణి)తో పాటు ఐడీ



కార్డులను పోచంపల్లి మండల విద్యాధికారి పసునూరి ప్రభాకర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.టి.యు సంఘ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. శ్రీధర్, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశం, జిల్లా కార్యదర్శి రవి కుమార్, గౌరవ అధ్యక్షులు యం. కృష్ణ, వ్యవస్థాపక అధ్యక్షులు పులి చింతల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వినర్ బోయ శ్రీనివాసులు, సభ్యులు కోటి తదితరులు పాల్గొన్నారు.

# పాలకవీడు పి హెచ్ సి వైద్యాధికారిణిగా సౌమ్యశ్రీ



పాలకవీడు, జనవరి 21(ప్రజా జ్యోతి): పాలకవీడు పి హెచ్ సి వైద్యాధికారిణిగా డాక్టర్ సౌమ్యశ్రీని డిప్యుటేషన్ పై నియమిస్తూ డీఎంహెచ? వెంకటరమణ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం రోజు ఆమె బాధ్యతలు చేపట్టారు ఇప్పటి దాకా ఆమె నేరేడుచర్ల పీహెచ్సీలో రెండో డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటిదాకా నేరేడుచర్ల పీహెచ్సీ వైద్యాధికారిణి పి. నాగిని ఇన్చార్జిగా సేవలందిస్తూ వచ్చారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం

నాంపల్లి,జనవరి,21(ప్రజాజ్యోతి);ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన బుధవారం నాంపల్లి మండలం నేరేళ్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామవాసి పొగాకు నగేష్ కుటుంబీకులు నివాసముండే గుడిసెలో మధ్యాహ్నా సమయంలో గుడిసె పై ఉన్న విద్యుత్ స్తంభాల తీగలు ప్రమాదవశత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో గుడిసెకు నిప్పు అంటుకుంది. ఈ సంగతి గమనించిన చుట్టుపక్కల ఇళ్లవాళ్లు మంటలు ఆర్పేందుకు ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న ఇంటి బాధితులు వచ్చే సమయానికి ఈ ప్రమాదంలో గుడిసి పూర్తిగా దగ్ధమైంది. కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు.ఈ ప్రమాదంలో 12 క్వింటాల్ బియ్యం, 3 తులాల బంగారం, రూ.4 లక్షల నగదు, మరికొన్ని సామానులు కాలి బూడిద అయినట్లు తెలిపారు. మొత్తం రూ. 20లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. గుడిసె దగ్ధమైన సమయంలో అదృష్టవశాత్తు ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. జరిగిన ఆస్తి నష్టానికి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# సైబర్ నేరాల నియంత్రణలో ప్రతిభ చూపిన నల్లగొండ జిల్లా సైబర్ వారియర్స్‌కు రాష్ట్ర స్థాయి గుర్తింపు

## ప్రశంసా పత్రాలు అందుకున్న సైబర్ వారియర్ కానిస్టేబుళ్లు కె సత్యనారాయణ, ఆర్ శ్రీనివాస్ అభినందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ జనవరి 21 (ప్రజా జ్యోతి )**

సైబర్ నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు సైబర్ అవగాహన కల్పించడం లో ఉత్తమ సేవలు అందించిన నల్లగొండ జిల్లా సైబర్ వారియర్స్?కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. నల్లగొండ



జిల్లా పోలీస్ శాఖకు చెందిన సైబర్ వారియర్ పోలీస్ కానిస్టేబుళు

కె. సత్యనారాయణ (1 టౌన్ పోలీస్ స్టేషన్), ఆర్. శ్రీనివాస్ (2 టౌన్ పోలీస్ స్టేషన్) లు తమ ప్రతిభకు గాను తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ప్రశంసా పత్రాలు అందుకున్న సైబర్ వారియర్ కానిస్టేబుళ్లను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా సైబర్ నేరాల నియంత్రణలో మరింత చురుకుగా పనిచేస్తూ ప్రజలకు రక్షణ కల్పించాలని ఆకాంక్షించారు. సైబర్ నేరాల నియంత్రణలో నల్లగొండ జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని జిల్లా పోలీస్ అధికారులు పేర్కొన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, సాంకేతిక చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,డిఎస్పి లక్ష్మీనారాయణ, టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఎస? సైదులు తదితరులు ఉన్నారు.

# యూరియా ఇబ్బంది లేకుండా అధికారులు పర్యవేక్షించాలి

**స్టాక్ దిగుమతి కాగానే రైతులకు సమాచారం అందించాలి**

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**మిర్యాలగూడ, జనవరి 21,( ప్రజాజ్యోతి ):**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు యూరియా సకాలంలోఅందుబాటులో ఉండే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల?ర్)కోరారు. బుధవారం స్థానికంగా మాట్లాడుతూ పిఎసిఎస్ సీఈవోలు మరియు ప్రైవేట్ ఫర్టిలైజర్ షాప్ యజమానులు తమ వద్దకు యూరియా స్టాక్ వచ్చిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తప్పనిస రిగా తెలియజేయాల న్నారు. ఈ సమాచారాన్ని వ్యవసాయ శాఖ అధికారులు యాప్?లో నమోదు చేయడానికి కనీసం ఒక గంట ముందుగానే రైతులందరికీ సమాచారం అందజేసి, వారి వారి పేర్లపై యూరియా బుకింగ్ చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలుతీసుకోవాలన్నారు రైతులందరూ తమకు సమీపంలో ఉన్న పిఎసిఎస్?లు,ఎ ఆర్ ఎస్కె,ఎన్డీసీఎంఎస్ కేంద్రాలు లేదా సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించి యూరియా బుకింగ్ చేసుకోవాలని కోరారు.రైతులు సంప్రదించేందుకు అనువుగా ఆయా మండల వ్యవసాయ అధికారులు ఫోన్ నంబర్లు వెల్లడించారు. మిర్యాలగూడ ఎ ఓ సైదా నాయక్ (8977751368) వేములపల్లి ఏ ఓ కిషోర్ నాయక్ (8977751369) దామరచర్ల ఏ ఓ రుష్యేంద్రమణి (8977751366), అడవిదేవులపల్లి ఏ ఓ సరిత (8977751360), మాడ్గులపల్లి ఏ ఓ శివరాం(8977751367) లతోపాటు ఆయామండలాల్లో క్లస్టర్ పరిధిలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులను కూడా రైతులు సంప్రదించాలని, ఇలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పొందాలని ఎమ్మెల్యే కోరారు.

# సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో.. మార్కండేయ దేవాలయం లో భావనా రుషి భద్రావతిల 27వ వార్షిక కళ్యాణోత్సవం

**సంస్థాన్ నారాయణపురం,**



జనవరి 21, (ప్రజాజ్యోతి) : సంస్థ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో ఈ నెల 25 న శ్రీ భావన ఋషి బద్రావతి ల 27 వ వార్షిక కళ్యాణోత్సవం, జాతర నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరేపల్లి కుచేలు తెలిపారు. ఈనెల 23న సుప్రభాతం, గణపతి పూజ తో కార్యక్రమాలు ప్రారంభమైతాయని, 25 న భావనరుషి బద్రావతి ల కళ్యాణోత్సవం, 26న రథోత్సవం, శతఘటభిషేకం తో ఉత్సవాలు ముగుస్తాయని సూరపల్లి కుచేలు వివరించారు. ఈ ఉత్సవాలను జాతర కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

# ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి: నాగం సుధాకర్ రెడ్డి

**నూతనకల్..జనవరి 21 (ప్రజాజ్యోతి):**

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గురువారం మండలంలో పర్యటించనున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని బక్కహేమ్ల తండలో ఇటీవల నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి మండలానికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నారని ఆయన తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# నెమ్మానిలో ఘనంగా మార్కండేయ జయంతి

**నార్కట్ పల్లి, జనవరి 21 ( ప్రజా జ్యోతి ):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం నెమ్మాని గ్రామంలో బుధవారం రోజున ఉదయం 9 గంటలకు శ్రీ ప్రసన్నాంజ స్త్రజనేయం స్వామి దేవస్థానంలో శ్రీ గుండె పూడి జానకిరామ శర్మ ,కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో,శ్రీభక్త మార్కండేయ జయంతి మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగా జరిగింది. కోట నరేష్ మాట్లాడుతూ పద్మశాలి వంశం మూలపురుషుడు శ్రీ ముకుందా మహర్షి రోజు పద్మశాలి కుల బాంధవులు అందరూ గర్వంగా పూజించుకునే రోజు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు నెమ్మని మాజీ గ్రామ సర్పంచ్ కేమ పరమేశం మాజీ ఎంపీటీసీ చిట్టిపోల్ పాపయ్య , పెండెం సత్తయ్య, శగోషిక నరసయ్య, కోట రాములు, మిర్యాల రామ లచ్చయ్య, శ్రీచిట్టిపోలు వెంకటేశం, భువనగిరి జానకి రాములు, శ్రీముషం ఆంజనేయులు, శ్రీ నామన్ కరుణాకర్, శ్రీ కోట నరేష్, పాపని గిరి, రుద్ర నరేష్, శ్ర పాపని గణేష్, కోట శ్రీజన్ నేత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నర్సరీ పనులను పరిశీలించిన సర్పంచ్.

నూతనకల్.. జనవరి 21 (ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో




నూతన నర్సరీలో జరుగుతున్న పనులను సర్పంచ్ పాండవుల లింగయ్య బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శృతి, ఉపాధి హామీ టి ఏ శ్యామల, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తప్పులతో నిండిన మోత్కూర్ మున్సిపాలిటీ ఓటర్ల జాబితా

### ఓటర్లలో తీవ్ర గందరగోళం

మోత్కూర్ జనవరి 21 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పురపాలక శాఖ విడుదల చేసిన ఓటర్ల జాబితా తీవ్ర లోపాలతో ఉండటంతో అభ్యర్థులు, ఆశావాహులు మాత్రమే కాకుండా సాధారణ ఓటర్లు కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఓటర్ల జాబితాలో మృతి చెందిన ఓటర్ల పేర్లు తొలగించకపోవడం గమనార్హం. ఒక వార్డులోనే సుమారు 100 వరకు మృతి చెందిన వారి ఓట్లు ఇంకా జాబితాలో ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అదే సమయంలో సజీవ ఓటర్లు తమ ఓటు ఏ వార్డులో, ఏ బూత్?లో ఉందో తెలుసుకోవడానికి అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. భార్య ఓటు ఒక వార్డులో ఉండగా, భర్త ఓటు మరో వార్డులో ఉండటం గందరగోళానికి నిదర్శనంగా నిలుస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో ఓటర్ల జాబితా ఇంటి నంబర్ల ఆధారంగా కాకుండా, ప్రాంతాల వారీగా సుమారు వెయ్యి మంది ఓటర్లను ఒక వార్డుగా విభజిస్తే మరింత సౌలభ్యంగా ఉంటుందని అభ్యర్థులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ఓటర్ల సంఖ్య సమానంగా లేకపోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. కొన్ని వార్డుల్లో 1376కి పైగా ఓట్లు ఉండగా, మరికొన్ని వార్డుల్లో వెయ్యి ఓట్లు మాత్రమే ఉన్నాయి. దీంతో అభ్యర్థులు ఓటర్లను చేరువ కావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఎన్నికల ప్రచార ప్రక్రియ కూడా సజావుగా సాగే పరిస్థితి కనిపించడం లేదు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం విడుదల చేసిన ఓటర్ల జాబితా బ్లాక్ అండ్ వైట్ రూపంలో ఉండటంతో ఓటర్లను గుర్తించడం మరింత కష్టంగా మారిందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున, ఓటర్ల జాబితాలోని ఈ అన్ని లోపాలను వెంటనే సరిదిద్ది, తప్పులేని, స్పష్టమైన మరియు పారదర్శకమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని అభ్యర్థులు, ప్రజలు ఎన్నికల అధికారులను డిమాండ్ చేస్తున్నామని కారుపోతుల వెంకన్న గౌడ్, టౌన్ కాంగ్రెస్ నాయకులు, అన్నారు.



## గ్రామాల్లో ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం

### ప్రత్యేక నీటి సరఫరా డ్రైవ్ ఏర్పాటు

### తాగు నీటి ట్యాంకులను

### శుభ్రపరచి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలి

### స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి



నల్లగొండ జనవరి 21 (ప్రజా జ్యోతి )

గ్రామాల్లో ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక నీటి సరఫరా డ్రైవ్ చేపటీట్లు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రత్యేక డ్రైవ్?లో భాగంగా గ్రామాల వారీగా బోర్లు, హ్యాండ్?పంపులు, ఓవర్?హెడ్ ట్యాంకులు, పైప్?లైన్లు పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. పనిచేయని మోటార్లు, లీకేజీలు, బ్రేక్?డౌన్లను వెంటనే గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయాలని చెప్పారు. తాగు నీటి ట్యాంకులను శుభ్రపరచి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని , అవసరమైన చోట అదనపు బోర్లు, ప్రత్యామ్నాయ నీటి వనరులు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చేతాగునీటి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నా రు. త్రాగునీటి సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేక డ్రైవ్ విజయవంత ానికి గ్రామ పంచాయతీ ప్రతినిధులు వినియోగించాలని, మహిళా సంఘాలు, ప్రజలు సహకరించాలని కోరారు. తాగునీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. డిపిఓ శంకర్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ, నాగేశ్వరరావు ,ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ శాంత కుమారి ,తదితరులు హాజరయ్యారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి

### ఇ హెచ్ ఎస్ పెండింగ్ డి ఏ లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

### రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి


### జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ జనవరి 21 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలన్నింటినీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అన్నారు. హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్ లో బుధవారం నల్గొండ జిల్లా టీఎన్జీవో యూనియన్ 2026 సంవత్సరం నూతన డైరీ,



క్యాలెండర్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు ఈ హెచ్ ఎస్ , పెండింగ్ బిల్లులు డి ఏ విడుదల పరిష్కారం కొరకు సీఎంతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. అలాగే టీఎన్జీవోస్ యూనియన్ బిల్డింగ్ పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల వేతనాలు చెల్లిస్తున్నామని అన్నారు. ఉద్యోగులు బాధ్యతగా పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి,కార్యదర్శి జే.శేఖర్ రెడ్డి, ఎన్ డి సి ఎమ్ ఎస్ మాజీ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, టి ఎన్ జి ఓ సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షుడు సిహెచ్. నర్సింహచారి , విజయ్, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి, కోశాధికారి జయరాజు, అసోసియేట్ అధ్యక్షులు డి.ఐ రాజు,దశరథ, ప్రదీప్ ,లక్ష్మయ్య,లి ంగయ్య నారాయణస్వామి రాణదేవ్, మధుసూదన ాచారి,సైదులు నాయక్, భాస్కర్,అజీవ ఖద్దీన్ జానిపాషా,రమ్య,సుధ, రుణాదేవి,కరుణ శ్రీ, లక్ష్మి,సునీత,సుమలత, సంధ్య,రాము,వెంకటరెడ్డి వెంకటరమ ణ,సురేందర్, భిక్షం,శ్రీనివాస్,నందు, యశ్వంత్,రంజిత్, రాజశేఖర్ రెడ్డి,కిరణ్, దుర్గయ్య,నిఖిల్, యాదగిరి,సత్యనాం ాణ,నాగరాజు,స ుమన్,శంకర్ రెడ్డి,బాలకృష్ణ,నజీర్, ప్రవీణ్,సందీప్ నాల్గవ తరగతి ఉద్యోగుల అధ్యక్షులు బిక్షం,మణి, కృష్ణ,రాజమల్లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిక

15వ వార్డ్ కాంగ్రెస్ తాజా మాజీ కౌన్సిలర్ బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక

దాదాపు 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు చేరిక

బి ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి





**నల్గొండ జనవరి 21 (ప్రజా జ్యోతి)**

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరిన 15,వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ కౌన్సిలర్ ఏర్పుల తర్షణ రవి కుమార్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మరియు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ మందడి సైదిరెడ్డి సమక్షంలో బిఆర?స్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో, రమేష్, నాగరాజు, శ్రీను, కోటయ్య, క్రాంతి, వెంకన్న, అశోక్, ఆంజనేయులు తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నూతన తహసీల్దార్ గా పారునంది శ్రీనివాస్

**మిర్యాలగూడ, జనవరి 21,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ నూతన తహసీల్దారుగా పారునంది శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సురేష్ బదిలీపై వెళ్లగా, డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహించారు. గుర్రంపోడు తహసీల్దారుగా పనిచేస్తున్న శ్రీనివాస్ బదిలీపై మిర్యాలగూడ వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కు డిటి ప్రవీణ్,ఆర్ ఐ రామకృష్ణ, జిపిఓలు,ఆఫీస్ సిబ్బంది సాధారంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తానని,పలు రకాల సర్టిఫికెట్లు వీలైనంత తొందరలో అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికల నిర్వహణపై తనకు అనుభవం ఉన్నందున అధికారులు బదిలీపై తీసుకు వచ్చినట్లు తెలిపారు. సమస్య ఏదైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.



# నాణ్యమైన వైద్య సేవలను అందించి గుర్తింపు పొందాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 21(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో కవిసాగర్ హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ కంటి ఆసుపత్రిని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి వైద్యం కోసం వివిధ ప్రాంతాల నుండి వచ్చే వారికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందించి గుర్తింపు పొందాలని అన్నారు.హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా సూర్యాపేటలోని అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు.ఏఆర్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎండి.అలీసాహెబ్ పాషా మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు.శుక్లంకు శస్త్ర చికిత్సను ఫెకో అండ్ లేజర్ ద్వారా మత్తు సూది లేకుండా ఐ డ్రాప్స్ తో ఆపరేషన్ చేయబడునని తెలిపారు.కంటి స్కానింగ్ ను ఏ స్కాన్, కెరిటో మీటర్ వంటి అత్యాధునిక టెక్నాలజీతో పరీక్షలు నిర్వహిస్తామన్నారు.చిన్నారుల నుండి పెద్దల వరకు కంటికి సంబంధించిన అన్ని రకాల జబ్బులకు హైటెక్నాలజీ మిషన్ తో వైద్య సేవలను అందించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ సమీరా,డాక్టర్ వనజ,నాయకులు అంజద్ అలీ, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, వీరన్న నాయక్, గడ్డం వెంకన్న, జలీల్,





సయ్యద్, సుభాన్, జాఫర్, సుధాకర్, శ్రీనివాస్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గళం మౌనమవుతోంది

ఆదరణ లేక కనుమరుగై పోతున్న బుర్రకథ కళాకారులు

బతుకుదెరువు కోసం కళను వీడుతున్న బుర్రకథ కళాకారులు


**గుండాల, జనవరి 21(ప్రజా జ్యోతి):**

ఒకప్పుడు గ్రామీణ జీవితానికి దారిదీపంగా నిలిచిన బుర్రకథ నేడు నిశ్శబ్దంలోకి జారుతోంది.ప్రజల్లో చైతన్యం రేపిన ఈ జానపద కళ ఇప్పుడు అస్తిత్వ పోరాటం చేస్తోంది.వేదికలు కరువై,ఆదరణ తగ్గి,జీవనోపాధి భారంతో బుర్రకథ కళాకారులు తమ కళను విడిచి ఇతర ఉపాధుల వైపు మొగ్గు చూపుతున్న దయనీయ పరిస్థితి నెలకొంది.స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి సామాజిక సంస్కరణల వరకూ ప్రజలను ప్రభావితం చేసిన బుర్రకథ,గ్రామ సభల నుంచి జాతరల వరకు వినిపించేది.అన్యాయాలపై ప్రశ్నలు,సామాజిక మార్పులపై సందేశాలు బుర్రకథ గానం ద్వారా ప్రజల హృదయాల్లో నాటుకుపోయేవి .కానీ కాలం మారింది.టెలివిజన్,మొబైల్,సోషల్ మీడియా ప్రభావంతో సంప్రదాయ కళలకు ప్రాధాన్యం తగ్గిపోయింది. ప్రభుత్వ కార్యక్రమాలు,అవగాహన సదస్సులు,సాంస్కృతిక వేడుకల్లో బుర్రకథకు అవకాశాలు క్రమంగా తగ్గుతున్నాయని కళాకారులు వాపోతున్నారు.తగిన పారితోషికం లేకపోవడం,ప్రయాణ వ్యయాలు కూడా భరించలేని పరిస్థితి రావడంతో చాలామంది కళను వృత్తిగా కొనసాగించలేకపోతున్నారు.కొందరు కూలీ పనులకు,మరికొందరు చిన్నచిన్న ఉద్యోగాలకు వెళ్లిపోవాల్సి వస్తోంది.మరోవైపు కొత్త తరం యువత ఈ కళ వైపు ఆసక్తి చూపకపోవడం ఆందోళన కలిగిస్తోంది.శిక్షణ కేంద్రాలు లేకపోవడం,గురువుల కొరత, భవిష్యత్ భరోసా లేకపోవడం వల్ల బుర్రకథ కళ వారితోనే ముగిసిపోతుందన్న భయం వ్యక్తమవుతోంది.అనుభవజ్ఞులైన కళాకారులు వృద్ధాప్యంలోకి అడుగుపెడుతుండటంతోఈ కళ తరతరాలకు బదిలీ కావడం కష్టమవుతోంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బుర్రకథ కళాకారులను అధికారికంగా గుర్తించి,గౌరవ వేతనం,పెన్షన్,ఆరోగ్య బీమా వంటి భద్రతా పథకాలు అమలు చేయాలని సాంస్కృతిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. పాఠశాలలు,కళాశాలల్లో జానపద కళలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను ఆకర్షించాలని వారు సూచిస్తున్నారు.లేకపోతే తెలుగు సంస్కృతికి గుర్తుగా నిలిచిన బుర్రకథ పూర్తిగా కనుమరుగై,గ్రామీణ సమాజం తన గళాన్ని శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు.



# లైసెన్స్డ్ సర్వేయర్లు భూసమస్యలకు స్థిరమైన పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 21(ప్రజాజ్యోతి)**

:గ్రామాలలో భూమి కొలతల సమస్య తీర్చుటకు గాను రాత పరీక్ష ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన మొదటి బ్యాచ్ లైసెన్స్డ్ సర్వేయర్ల 45 రోజుల శిక్షణకాలం పూర్తయిన సందర్భంగా కలెక్టరేట్ లో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ మొదటి విడత శిక్షణ చేసుకున్న లైసెన్స్డ్ సర్వేయర్లు నూతన నైపుణ్యంతో భూభారతి,ధరణి తదితర సమస్యలు ఉన్న భూములను సర్వే చేసి కచ్చితమైన నివేదిక అందించాలని అన్నారు.స్థిరమైన పరిష్కారం,కచ్చితమైన కొలతలు ఉండాలని ఆ విధంగా గ్రామాలలో తహసిల్దార్,జిపిఓ సహాయంతో క్షేత్రస్థాయిలో



పరిశీలన చేసి మీ మీద రైతులకు అపార నమ్మకం కలిగేలా పనిచేయాలని అన్నారు.ప్రభుత్వం లైసెన్స్డ్ సర్వేయర్లపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టి సూర్యాపేట జిల్లాను భూమి రికార్డుల విషయంలో ముందు వరుసలో నిలబెట్టాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఫోన్ టాపింగ్ చేసిన లుచ్చా కేటీఆర్

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు జనవరి 21 (ప్రజాజ్యోతి)



10 ఏళ్లలో 39 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొన్న లుచ్చా కేటీఆర్ అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మండిపడ్డారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో మాట్లాడుతూ ఫార్ములా ఈ రేస్ లో అవినీతికి పాల్పడ్డా లుచ్చా కేటీఆర్ కాదా అన్నారు . ముగ్గురు ఎంపీలు పదిమందికి పైగా ఎమ్మెల్సీలను కొన్న సంగతి మర్చిపోయావా అని ప్రశ్నించారు. పార్టీలను పార్టీలను టిఆర?స్ లో విలీనం చేసుకున్న విషయం మాకు తెలవదా అన్నారు. ఫోన్ టాపింగ్ చేయడం కాలేశ్వరంను కూలేశ్వరం చేయడం మీ కుటుంబానికి ఉందన్నారు. సొంత బిడ్డను ఇంట్లో నుంచి గెంటివేసిన చరిత్ర మీ నాన్నకు లేదా అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అమరవీరుల త్యాగాలపైన భోగాలు అనుభవించింది మీరు కాదా అన్నారు. మీరు లుచ్చగాళ్లు కాబట్టి తెలంగాణ ప్రజలు తరిమికొట్టారని అధికారంలోకి ప్రజాపాలన తెచ్చారని అన్నారు. మీరు లుచ్చా మాటలు ఆపకపోతే తెలంగాణ ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్పర్శ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభం

## చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 21(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిర్మల హాస్పిటల్ రోడ్డులో అంజలీ స్కూల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్పర్శ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ను బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్,డాక్టర్ ఆనంద్ డాంగే మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల నుండి వైద్యం కోసం వచ్చే చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలను అందించి గుర్తింపు పొందాలని అన్నారు.అనంతరం స్పర్శ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ టీ.భరత్ మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు చిన్నారులకు అత్యంత నాణ్యమైన వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు.అప్పుడే పుట్టిన పిల్లల నుండి 14 సంవత్సరాల వయసు వరకు గల చిన్నారులకు అన్ని రకాల వైద్య సమస్యలు,ఎమర్జెన్సీ సేవల కొరకు,24 గంటల పర్యవేక్షణలో వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు.20 బెడ్స్ గల తమ హాస్పిటల్ నందు ఆధునాతన సౌకర్యాలతో అత్యాధునిక వైద్య పరికరాలతో అన్ని వర్గాల వారికి కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రావ్య శ్రీనివాస్ సిబ్బంది శ్రవణ్,రాజ్ కుమార్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాల ఏర్పాటు కోసం పలు భవనాలు పరిశీలించిన కమిషనర్



**మిర్యాలగూడ,జనవరి 21, ( ప్రజాజ్యోతి ):**

రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మునిసిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా మిర్యాలగూడ లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు పలు భవనాలను మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ బుధవారం రాత్రి పరిశీలించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో సుమారు 48 వార్డులున్నందున మునిసిపల్ కార్యాలయం అనుకూలంగాలేకపోవడంతో పక్కనే ఉన్న డాక్టర్ అంబేద్కర్ ఎస్సీ భవన్, మహాత్మ జ్యోతిరావు పూలే బిసి భవన్, సంత్ సేవాలాల్ రాగ్యానాయక్ ఎస్టి భవన్ లను ఆయన పరిశీలించారు. ఒక్కొక్క భవనంలో 16 వార్డులకు నామినేషన్లు స్వీకరించే విధంగా రిటర్నింగ్ అధికారుల టేబుల్స్ ఏర్పాటు చేసి నామినేషన్ల స్వీకరించేందుకు అనుకూలంగా ఉంటుందని కమీషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన వెంట మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, డిఇఇ వెంకన్న, ఎఇ నవీన్, టీపిఒ కె.అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టీపిబిఒ చరణ్ తేజ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలున్నారు.

# వెంకటకృష్ణ రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభం

నాణ్యత ప్రమాణాలను పాటించాలి

అడిషనల్ కలెక్టర్ కె.సీతారామరావు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 21 (ప్రజాజ్యోతి):నాణ్యత,ప్రమాణాలను పాటిస్తూ ఉత్తమ సేవలను అందించాలని అడిషనల్? కలెక్టర్? కె.సీతారామరావు అన్నారు.బుధవారం సూర్యాపేట మండల పరిధిలోని యర్కారం గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటకృష్ణ రైస్? ఇండస్ట్రీస్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.అత్యాధునిక యంత్రాలతో రైస్ ఇండస్ట్రీస్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు.ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ వెంకటకృష్ణ రైస్ ఇండస్ట్రీస్ ను నూతన సాంకేతికతను ఉపయోగించి అధిక సామర్థ్యంతో కూడిన యంత్రాలతో ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీఎస? మోహన్? బాబు,సివిల్ సప్లై డిఎం రాము,రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి,రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండమీది గోవిందరావు,ఎర్కారం గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాస్ యాదవ్,ఎస్బిఐ జనగామ ఆర?ం రాజేష్, ఏడిఈ శ్రీనివాసరావు, యాజమాన్యం చిలగాని బిక్షపతి, మూల విజయపాల్? రెడ్డి, చిలగాని వెంకటేశ్వర్లు, అల్లి రవీంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు.....

**మోతె జనవరి 21(ప్రజాజ్యోతి)**

కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ రాజేష్ మృతికి కారణమైన బాద్యులను కాపాడుతున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు జిల్లా లో జరుగుతున్న పరిణామాలకు పూర్తి భాద్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ నెల 24న కోదాడ నియోజకవర్గం కేంద్రంలో జరిగే ఎమ్మెల్యే పద్మావతి కి వినతిపత్రం ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు 25 న రాజేష్ చిత్ర పటాలకు పాలాభిషేకం ఉంటుందని ఈ నెల 25 నుంచి పిబ్రవరి 3 వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు రాజేష్ మృతికి కారణమైన వారికి సహకరిస్తున్న యస్పి డియస్పి ల పైన చట్ట పరమైన చర్యలు చేపట్టే వరకు ఉద్యమిస్తామని చెప్పారు ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మారపంగు రామాంజి, మండల ఇంచార్జి పుల్లూరి కర్ణాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు విజయ్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గురిజాల వెంకన్న మాదిగ, ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు సునీల్ మాదిగ,యేసు, ఉపేందర్, సుందర్, పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యంతో ఎడారిగా మారనున్న మునుగోడు

### వెంటనే పరిష్కారం చెయ్యాలి

### మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు

**మునుగోడు, జనవరి, 22, (ప్రజా జ్యోతి)**



మునుగోడు నియోజకవర్గంలోని అతివృష్టి ఏర్పడి వాగులు వరదలు వచ్చిన పెద్ద చెరువు నిండకపోవడం దురదృష్టకరం అందుకు కారణం అధికారుల నిర్లక్ష్యం ఈ సంవత్సరం భారీగా వర్షాలు కురిసి చెరువులోకి నీరు రాకపోవడం చాలా బాధాకరం ముఖ్యంగా పలువల ఫీడర్ ఛానల్ వద్ద గేట్లు ఇసుకతో మూసుకుపోయి కాలువలు కంపచెట్లతో కూడికపోయి కాలువ ఉన్న నీరు లేక నీరు మొత్తం వృధా పోయింది అంతేకాదు పెద్ద చెరువు పూర్తి విస్తీర్ణం సరిగా లేకపోవడంతో మొత్తం కబ్జాదారుల గుప్పిట్లో ఉండి పోవడం వల్ల ఈ సంవత్సరం చెరువు పూర్తిగా అడుగంటి కనబడుతుంది ఈ సంవత్సరం వరి సాగుచేసిన రైతులు ఒకపక్క ఊరుయ కొరత రైతులను తిక మక చేస్తూ స్పాట్ బుకింగ్ అంటూ రైతులను తల నొప్పిగా మారి మరోపక్క పత్తి అనుకున్న దిగబడి రాకపోవడంతో. తలలు పట్టుకుని కూర్చోవలసిన పరిస్థితి వచ్చింది ముందే భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయకపోవడంతో రైతులు ప్రజలు ఇకనైనా పెద్ద చెరువుకు సాఫీగా నీరు వెళ్లే విధంగా చూడాలని అధికారులని సూటిగా ప్రశ్నిస్తున్నారు అధికారుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి అనేదానికి దూరంగా ఉండిపోతున్న మునుగోడు

# నల్గొండ కార్పొరేషన్ కమిషనర్ గా శరత్ చంద్ర

**నల్లగొండ జనవరి 21**

(ప్రజా జ్యోతి )

నల్గొండ కార్పొరేషన్లో కీలక మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుత కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ బదిలీ కాగా, ఆయన స్థానంలో బి.శరత్ చంద్ర కొత్త కమిషనర్ గా రానున్నారు. సయ్యద్ ముసాబ్ అహ్మద్ను హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్గా పంపిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. జి హెచ్ ఎం సి నుంచి బదిలీపై వచ్చిన బి.శరత్ చంద్ర నల్గొండ బాధ్యతలు స్వీకరించనున్నారు. శరత్ చంద్ర రేపు అధికారికంగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.



# మావోయిస్టు అడ్డాలో పోలీసుల పాగా

### కర్రెగుట్టలో వెలిసిన సిఆర్‌పిఎఫ్ క్యాంప్

**ములుగు,**

దశాబ్దాలుగా మావోయిస్టులకు సురక్షిత ప్రాంతంగా, వారి ఆయుధ కర్మాగారాలకు , ముఖ్య నాయకులకు షెల్టర్ జోన్‌గా ఉన్న ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కర్రెగుట్ట అటవీ ప్రాంతం ఇప్పుడు పోలీసుల అధీనంలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంలో భాగంగా, వెంకటాపురం మండలం పాముసూరు గ్రామ పరిధిలోని కర్రెగుట్టలపై నూతనంగా ఎఫ్.ఓ.బి బేస్ క్యాంప్‌ను అధికారులు ప్రారంభించారు. సి.ఆర్.పి.ఎఫ్ 39వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బేస్ క్యాంప్‌ను సి.ఆర్.పి.ఎఫ్ ఐజీ త్రివిక్రమ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది దేశ భద్రతా చరిత్రలో ఒక గొప్ప రోజని అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వ చొరవతో, మురుమూరు బేస్ క్యాంప్ ఏర్పాటు చేసిన కేవలం రెండు నెలల వ్యవధిలోనే దుర్భేద్యమైన కర్రెగుట్టలపై పట్టు సాధించి ఈ రెండో క్యాంప్‌ను ఏర్పాటు చేయడం విశేషమని ఆయన కొనియాడారు. ఈ బేస్ క్యాంప్ ఏర్పాటు వెనుక అధికారుల , ఇంజనీర్ల అలుపెరగని కృషి దాగి ఉంది. వాజేడు మండలం మొరుమూరు బేస్ క్యాంప్ నుండి కర్రెగుట్టల వరకు సుమారు 8.3 కిలోమీటర్ల మేర దట్టమైన అటవీ ప్రాంతంలో రహదారిని నిర్మించారు. భారీ యంత్రాలు, క్రైన్‌ల సహాయంతో గుట్టలపై విశాలవంతమైన రహదారిని నిర్మించడానికి అధికారులు సుమారు 50 రోజుల పాటు అహోరాత్రులు శ్రమించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి కావడంతో ఇప్పుడు బలగాల రాకపోకలు సులభతరం కావడమే కాకుండా, మావోయిస్టుల కదలికలకు అడ్డుకట్ట పడింది. బేస్ క్యాంప్ ప్రారంభం అనంతరం ఐజీ విక్రమ్ పాముసూరు గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో జెల్లా, డోలి, తడపాల మీదుగా మరిన్ని రహదారులు నిర్మించి బేస్ క్యాంప్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టుల ముఖ్య క్యాడర్ ఇప్పటికే లొంగిపోయారని, ప్రస్తుతం కొన్ని చిన్న పార్టీలు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వారు కూడా తెలంగాణ పోలీసులు పిలుపునిచ్చిన 'పోరు కన్నా ఊరు మిన్న' కార్యక్రమం ద్వారా లొంగిపోయి, ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాసాన్ని అందిపుచ్చుకుని జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన పిలుపునిచ్చారు. కర్రెగుట్టల నుంచి పలు గ్రామాల దిశగా రహదారి పనులు చకచకా సాగుతుండటంతో స్థానిక గిరిజన గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రభుత్వ పథకాలు నేరుగా తమ దరికి చేరుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల రాకతో భద్రతా భావం పెరిగిందని, కర్రెగుట్టలు ఇకపై మావోయిస్టుల స్థావరాలుగా కాకుండా అభివృద్ధికి కేంద్రాలుగా మారుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# నటుడు అక్షయ్ ఖన్నాకు తప్పిన ప్రమాదం

### కారు ప్రమాదంతో తప్పిన ముప్పు

**ముంబై,**

బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ వాహనానికి సోమవారం రాత్రి భారీ ప్రమాదం జరిగింది. అక్షయ్ కుమార్, ఆయన భార్య ట్వింకిల్ ఖన్నా విదేశీ పర్యటన నుంచి తిరిగి వస్తుండగా కాన్వాయ్ లోని ఒక ఎస్కార్ట్ వాహనాన్ని ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా దెబ్బతినగా, ఆటో డ్రైవర్‌తో పాటు ఒక ప్రయాణికుడికి గాయాలయ్యాయి. అక్షయ్, ట్వింకిల్ ప్రయాణిస్తున్న కారుకి స్వల్పంగా దెబ్బ తగిలినప్పటికీ.. వారిద్దరూ సురక్షితంగా ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణం ముంబై జుహూ ప్రాంతంలో వేగంగా వచ్చిన ఒక మెర్సిడెస్ కారు ముందు వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. ఆ ఆటో అదుపు తప్పి రోడ్డుకు అవతలివైపు ప్రయాణిస్తున్న అక్షయ్ ఎస్కార్ట్ కారును ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భార్యపై అనుమానంతో హత్య

### రోకలిబండతో బాది అంతమొందించిన భర్త

**హైదరాబాద్,**

మూడు ముళ్ల బంధంతో ఏడు అడుగులు వేసి తనతో వచ్చిన భార్యపై ఓ భర్త అనుమానం పెంచుకున్నాడు. ఆగ్రహంతో ఆమెపై రోకలి బండతో దాడి చేశాడు. దీంతో భార్య అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన హైదరాబాద్ బోరబండ అహ్మద్‌నగర్ డివిజన్‌లోని రాజీవ్ నగర్‌లో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. భార్య సరస్వతి(35)పై భర్త అనుమానం పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో దంపతుల మధ్య తరచూ ఘర్షణ జరిగేది. అలాగే మంగళవారం మరోసారి ఘర్షణ జరిగింది. దీంతో ఆగ్రహించిన భర్త.. భార్య తలపై రొకలి బండతో బలంగా కొట్టాడు. తలకు తీవ్ర గాయం కావడంతో.. ఆమె ప్రాణా లు కోల్పోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బోరబండ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికులను విచారించిన పోలీస్ అధికారులు. వివరాలు సేకరించారు.

# కాలం కలిసి వస్తే అన్నే సిఎం

### డికే శివకుమార్ తమ్ముడు సురేశ్ వ్యాఖ్య

**బెంగళూరు,**

అధికారం శాశ్వతం కాదు, అంతకుమించి ఓపిక కూడా శాశ్వతమని చెప్పలేమని తలరాత రాసి ఉంటే మా అన్న డీకే శివకుమార్ సీఎం అవుతాడని మాజీ ఎంపీ డీకే సురేశ్ అన్నారు. సదాశివనగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని అగ్రనేత రాహుల్‌గాంధీ సూచించారన్నారు. ఎమ్మెల్యేలను దృష్టిలో ఉంచుకుని వేచిచూస్తున్నామన్నారు. రాజకీయాలే కాదు ఏ రంగంలోనైనా ఉన్నతస్థానం అంత సులువుగా దక్కదు. ముఖ్యమంత్రి పదవి మా అన్నకు అంత సులువుగా లభించనుందని చెప్పలేం. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. మా లక్ష్యం 2028 ఎన్నికలు అన్నారు. పార్టీ, ఎమ్మెల్యేలు, కార్యకర్తలను దృష్టిలో ఉంచుకుని ఓపికగా ఉన్నామన్నారు. పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నందున క్రమశిక్షణ కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రప్రభుత్వం ఉపాధి పథకంలో మార్పుల ద్వారా రైతు కూలీలకు అన్యాయం జరుగుతోందన్నారు. కేంద్రమంత్రి కుమారస్వామి రాష్ట్ర రాజకీయాలకు తిరిగి వస్తే స్వాగతమన్నారు. మేము జాతీయ రాజకీయాల్లోకి వెళ్లమని సూచించినవారం కాదని, అలా అని రాష్ట్ర రాజకీయాలకు రావాలని కోరమన్నారు. వారి పార్టీకి ఆయనే అధిపతి అని, ఎలాంటి నిర్ణయమైనా తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల గడువు ఉందన్నారు. శాసనసభ సమావేశాలు ముగిశాక అధిష్ఠానం ఢిల్లీకి పిలించే అవకాశం ఉందన్నారు. అవకాశం ఎప్పుడు, ఎలా వస్తుందో చెప్పలేమంటూ సమావేశాన్ని ముగించారు.